ఎన్నికల సాధన జేఏసీ విరాళాల సేకరణ

పెట్రోల్ బంక్ యజమాని రమేశ్‌కు రసీదు అందజేస్తున్న జేఏసీ సభ్యులు

మందమర్రి, మార్చి 21 : మందమర్రి మున్సిపాలిటీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసిన సాధన జేఏసీ విరాళాల సేకరణ ప్రారంభించింది. ప్రజల డబ్బులతోనే ఎన్నికల సాధనకు ఆందోళనలు నిర్వహించాలని, పోరాటంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో విరాళాల సేకరణ చేపట్టినట్లు జేఏసీ సభ్యుడు గుడికందుల రమేశ్ తెలిపారు. 32 ఏళ్లుగా మున్సిపాలిటీకి పాలక మండలి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికలు నిర్వహించాలనే ప్రజల కోరిక మేరకు హైకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసినట్లు తెలిపారు.

కానిస్టేబుల్‌కు అభినందనలు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 21 : హర్యానా రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన 73వ ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో సేపక్ తక్రా క్రీడలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ పొట్ట గోపి బ్రాంజ్ మెడల్ సాధించాడు. కాగా, ఆయనను ఎస్పీ డీవీ శ్రీనివాసరావు శుక్రవారం అభినందించి, శాలువాతో సన్మానించారు. మెడల్ సాధించడం గర్వకారణమని, భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆర్ఐ అడ్మిన్ పెద్దన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మీడియా పాలసీ ప్రకటించాలి

హాజీపూర్, మార్చి 21 : ప్రభుత్వం ఎప్పటికప్పుడు తాత్కాలిక నిర్ణయాలు తీసుకోకుండా జర్నలిస్టుల సంబంధిత అవసరాలను పరిగణలోనికి తీసుకొని సమగ్రమైన మీడియా పాలసీ రూపొందించి దేశానికి ఆదర్శంగా నిలువాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగోని అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాల్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ప్రస్తుతం ఉన్న యూనియన్లు జర్నలిస్టుల సంక్షేమం కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమయ్యాయన్నారు. అలా కాకుండా జర్నలిస్టుల ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. అనంతరం మంచిర్యాల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజు పటేల్, ప్రధాన కార్యదర్శిగా అరుణ్ కుమార్, సారయ్య, బీ శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా టీ శ్రీనివాస్, వినోద్, సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాము, సూర్యనారాయణ, వెంకటేశ్, లక్ష్మణ్, ఈసీ మెంబర్లుగా వెంకటేశ్, రవీందర్, రాజేశ్వర్ రావు, షంషీద్, సతీశ్ ఎన్నుకున్నారు.

హైపర్ విధానంలో విద్యుత్ పునరుద్ధరణ

మంచిర్యాలటౌన్, మార్చి 21 : భారీ వర్షాలు, ఈదురు గాలులు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తక్కువ సమయంలో విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు హైపర్ అనే కార్యాచరణ రూపొందించినట్లు మంచిర్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ వీ గంగాధర్ శుక్రవారం తెలిపారు. హెచ్ అంటే హెడ్‌క్వార్టర్‌లో అప్రమత్తంగా ఉండడం, ఏ అంటే సిబ్బంది, సామగ్రి అందుబాటులో ఉంచుకోవడం, ఐ అంటే సమాచార సేకరణ చేరవేయడం, పీ అంటే పటిష్ట వ్యూహాన్ని అమలు చేయడం, ఇ అంటే నిర్దిష్ట కార్యాచరణ అమలు, ఆర్ అంటే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం అని వివరించారు. ఈ అంశంపై సర్కిల్ పరిధిలోని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ ప్రణాళిక ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఎంతో ఉపయోగపడుతుందనియ ఆయన వెల్లడించారు.

నస్పూర్ : మంచిర్యాల ఆర్‌బీహెచ్‌వీ పరీక్ష కేంద్రంలో సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ : పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ : సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస రావు

పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

నస్పూర్, మార్చి 21 : జిల్లాలో పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాలలోని ఆర్‌బీహెచ్‌వీ, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను శుక్రవారం డీఈవో యాదయ్య, తహసీల్దార్ రఫతుల్లాతో కలిసి సందర్శించారు. కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 49 కేంద్రాలు ఏర్పాటు చేయగా, మొదటి రోజు 9,183 మంది హాజరు కావాల్సి ఉండగా, 9163 మంది హాజరయ్యారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష 2 గంటలు ఆలస్యంగా ప్రారంభమైందన్నారు. రెండోరోజు నిర్వహించే ప్రశ్న పత్రాల ట్రంకు బాక్సు పరీక్షా కేంద్రానికి రావడం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరిగి వెతికి పంపించడం వల్ల 2 గంటలు ఆలస్యమైందని తెలిపారు. ఈ మేరకు విద్యార్థులకు స్కాన్స్ అందించిట్లు వివరించారు. రెండో రోజుకు సంబంధించిన పరీక్షా ప్రశ్న పత్రాలను తెరువలేదని, రాష్ట్ర ప్రభుత్వ సీల్‌తో పోలీస్‌స్టేషన్‌లో అలాగే భద్రపర్చినట్లు వెల్లడించారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం వహించిన పరీక్షా కేంద్రం ముఖ్య పర్యవేక్షకుడు మీర్ సర్దార్ అలీ ఖాన్, శాఖ అధికారి ఎన్ఆర్ పద్మజను సస్పెండ్ చేసినట్లు చెప్పారు. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో..

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 21 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 6,779 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఎం డేవిడ్‌తో కలిసి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్షల సహాయ కమిషనర్ ఉదయ్ బాబు, ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

పలు కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ..

జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను ఎస్పీ డీవీ శ్రీనివాసరావు తనిఖీ చేశారు. పొరపాట్లు జరగకుండా చూడాలని ఆదేశించారు. ఎస్పీ సీఐ రాణా ప్రతాప్ ఉన్నారు.

ఇద్దరు స్కైబ్ స్టూడెంట్స్..

తాండూర్, మార్చి 21 : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇద్దరు దివ్యాంగ విద్యార్థులకు స్కైబ్ తోడుగా పరీక్ష రాయించారు. మండలంలోని విద్యాభారతి హెస్కూల్‌కు చెందిన తంగెడ శ్రీమాన్‌కు స్కైబ్‌గా మైలారపు తరుణీ.., గౌతురి శ్రీవిద్యకు స్కైబ్‌గా పట్టి ప్రణవి పరీక్ష రాశారు. వీరిని ఆ పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్‌కుమార్ పరీక్షా కేంద్రానికి తీసుకువచ్చారు. డీఈవో జారీ చేసిన సర్టిఫికెట్‌ను సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్‌కు అందించారు. వారికి కావాల్సిన ఏర్పాట్లు చేశారు.

'టాస్క్'తో ఉన్నత స్థానాలకు ఎదగాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 21 : టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్, నాలెడ్జ్) సెంటర్ ఆధ్వర్యంలో అందించిన శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో గల పాత కలెక్టరేట్ భవనంలో శుక్రవారం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో 40 రోజులపాటు కంప్యూటర్ శిక్షణ పొందిన అభ్యర్థులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి ధ్రువపత్రాలు అందజేశారు. 40 రోజులపాటు కంప్యూటర్ శిక్షణ, టైప్ రైటింగ్ మెలకువలు అభ్యర్థులకు అందించినట్లు తెలిపారు. శిక్షణలో పొందిన నైపుణ్యతతో ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొని జీవితంలో నిలదొక్కుకోవాలని సూచించారు. వివిధ కంపెనీల్లో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని, శిక్షణలో పొందిన నైపుణ్యత, పరిజ్ఞానంతో రాణించాలని తెలిపారు. శిక్షణ పొందిన అభ్యర్థులు మరిన్ని రంగాల్లో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. శిక్షణ కేంద్రం సమన్వయకర్త సాయి కుమార్, శిక్షకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

అభ్యర్థికి సర్టిఫికెట్లు అందజేస్తున్న కలెక్టర్

ఎల్ ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి

నస్పూర్, మార్చి 21 : ఎల్ఆర్ఎస్ 2020 పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల వారు రుసుము చెల్లింపు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. అనుమతి లేని లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ నెల 31వ తేదీ నాటికి పూర్తి ఫీజు చెల్లిస్తే 25 శాతం ఫీజు తగ్గించుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. నూతన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలిచాలని సూచించారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తు పథకంలో అర్హులైన అభ్యర్థుల నుంచి రుసుము చెల్లించేలా జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అధికారులు

25న వారసంతల వేలం

కౌటాల, మార్చి 21 : కౌటాల గ్రామ పంచాయతిలోని వార సంతల (కూరగాయల, పశువుల)కు ఈ నెల 25న జీపీ కార్యాలయ ఆవరణలో ఉదయం 11 గంటలకు వేలం వేయనున్నట్లు కార్యదర్శి సుబ్బ సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో కోట ప్రసాద్ ఆధ్యక్షతన ఈ వేలం వేయనున్నట్లు, సంతల వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గల వారు పూర్తి వివరాల కోసం పంచాయతీ కార్యాలయంలో కలువాలని సూచించారు.

బీసీ లైజన్ ఆఫీసర్‌కు సన్మానం

శ్రీరాంపూర్, మార్చి 21 : శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి బీసీ లైజన్ ఆఫీసర్‌గా నియామకమైన ఎస్వో టూజీఎం సత్యనారాయణను జీఎం ఆఫీస్‌లో శుక్రవారం ఏరియా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు సత్కరించారు. శ్రీరాంపూర్ ఏరియా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ఐటీ మేనేజర్ శ్రీనివాస్, కార్యదర్శులు మారుతి, బద్రి బుచ్చయ్య ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ సభ్యుడు ముస్కె సమ్మయ్య, డీవైజీఎం అరవిందరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్, అండర్ మేనేజర్ కొత్తపల్లి రవీందర్, అదనపు మేనేజర్ హనుమాన్‌గౌడ్, డీవైపీఎం రాజేశ్వర్ రావు, రాజేశ్, రణదీప్‌గౌడ్, కాంతారావు, రఘురాం, కోశాధికారి మల్లేశ్, నాయకులు రామచందర్, సందీప్, సత్యం, విజయ్‌కుమర్, సారంగపాణి కుమారస్వామి, కన్నం సాంబయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

కావలెను
స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న HIV ఎయిడ్స్ నివారణ కార్యక్రమం (టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్) మంచిర్యాల సైట్‌లో పనిచేయడానికి ప్రాజెక్టు మేనేజర్ ఒకరు కావలెను. అర్హత: M.S.W లేదా M.A సోషియాలజీ సాలరీ 21,000/- TA 1400/-, Note : HIV నివారణలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాధ్యానత ఇవ్వబడును. చివరి తేది : 25.03.2025 సాయంత్రం 5.00 గం॥ల వరకు, అడ్రస్ : స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్‌స్ట్రక్షన్, రెడ్డి కాలనీ, CPI ఆఫీస్ వెనుక, 7హిల్స్ స్కూల్ రోడ్, మంచిర్యాల Cell నం: 9912551987, 8019616823, మీ యొక్క సర్టిఫికేట్స్ ఆఫీస్ నందు ఇవ్వగలరు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఇండ్ల పనులు త్వరగా పూర్తిచేయాలి

జైనూర్, మార్చి 21 : జిల్లాలో చేపట్టిన నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులను ఆదేశించారు. జైనూర్ మండల సమాఖ్య కార్యాలయంలో నూతనంగా నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలు పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధచూపాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్మిస్తున్న కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ప్రణాళికాబద్ధంగా సరఫరా చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. సంబంధిత అధికారులున్నారు

విజయవంతం చేయాలి

జైపూర్, మార్చి 21 : ఎస్టీపీపీలోని కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో శనివారం అడ్మిన్ బిల్డింగ్ వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమంలో ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని సంఘం సెంట్రల్ కమిటీ నాయకులు తిప్పారపు సారయ్య పిలుపునిచ్చారు. జైపూర్‌లో శుక్రవారం నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. నాయకులు నామాల శ్రీనివాస్, నోముల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి

కెరమెరి, మార్చి 21 : గ్రామ పంచాయతీల్లో వంద శాతం పన్నులు వసూలు చేయాలని ఎంపీడీవో అమ్జద్ పాషా పేర్కొన్నారు. కెరమెరి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పనుల్లో 150 మంది పని చేసేలా చర్యలు తీసుకోవాలని, నర్సరీల్లో 100 శాతం జనరేషన్ ఉండాలని, గ్రీన్ నెట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

తాండూర్, మార్చి 21 : గర్భిణులు పౌష్టికాహారం తీసుకొని పండంటి బిడ్డకు జన్మనివ్వాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి సూచించారు. మండలంలోని రేపల్లెవాడ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, రాజేశ్వరి, గర్భిణులు పాల్గొన్నారు.

పంట మార్పిడిపై అవగాహన

మందమర్రి రూరల్, మార్చి 21 : రైతులు పంటల మార్పిడిపై అవగాహన కలిగి ఉండాలని చెన్నూర్ ఏడీఏ భానోత్ ప్రసాద్ సూచించారు. మామిడిగట్టు గ్రామంలోని మామిడి తోటలో శుక్రవారం రైతులకు పంట మార్పిడి ప్రయోజనాలు, పప్పు ధాన్యాల సాగు, విధానాలపై అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్‌తో పంట మార్పిడి చేసినప్పుడు కలిగే ప్రయోజనాలను వివరించారు. మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఉద్యాన అధికారి కల్యాణి, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, రైతులు అజయ్, కోట రాయలింగు, సత్తయ్య, గజ్జె రాజేశ్, శంకరయ్య, లక్ష్మణ్, పోశం తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల పనులు ప్రారంభం

వేమనపల్లి, మార్చి 21 : కేతన్‌పల్లి, గొర్లపల్లి, దస్నాపూర్, సుంపటం, వేమనపల్లిలో శుక్రవారం రోడ్ల పనులను మాజీ జడ్పీటీసీ సంతోష్‌కుమార్ ప్రారంభించారు. సత్యనారాయణ, వెంకటేశం, తిరుపతి, మధు, పున్నం, దుర్గయ్య, లింగాగౌడ్, సంతోష్, నగేశ్, రమేశ్, రాజన్న, సంతోష్, హన్మంతు, ఆంజనేయులు, రాకేశ్‌రెడ్డి, సాయి, బాపు, కమలాకర్, పుల్లయ్య, మహేశ్, నానేశ్, రవీందర్, శంకర్ పాల్గొన్నారు.

సింగరేణిలో ఉద్యోగం అదృష్టం

రెబ్బెన, మార్చి 21: సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో శుక్రవారం మెడికల్ ఇన్‌వ్యాలిడేట్ అయిన 9మంది ఉద్యోగుల వారసులకు నియామక పత్రాలు అందించారు. సంస్థకు 100 ఏండ్లయినా తరగని వనరులున్నాయన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరుతున్న వారు నిబద్ధతతో విధులు నిర్వహించి, సంస్థ, కుటుంబం ఎదుగుదలకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఏరియా ఎస్వోటూ జీఎం రాజమల్లు, పీవో నరేందర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'నిధులు అడిగితే అరెస్టులా?'

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 21 : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని అడిగితే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నదని పీడీఎస్‌యూ, ఏఐవైఎఫ్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యారంగానికి 7.57 శాతం నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా శుక్రవారం పీడీఎస్‌యూ, ఏఐవైఎఫ్ నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులు చేసి విద్యార్థి, ప్రజా సంఘాల నాయకుల గొంతు నొక్కడమే ప్రజా పాలనన అని ప్రశ్నించారు. అరెస్టు అయిన వారిలో పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, ఏ ఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు చిరంజీవి నాయకులు ఉన్నారు.

ఆర్కే 5, 6, న్యూటెక్, సీహెచ్‌పీకి ఇన్సెంటివ్

శ్రీరాంపూర్, మార్చి 21 : శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 5, 6, ఆర్కే న్యూటెక్, సీహెచ్‌పీలు ఫిబ్రవరి నెలలో ఉత్పత్తి లక్ష్యాలు సాధించి స్పెషల్ ఇన్సెంటివ్ సాధించాయని జీఎం శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఉత్పత్తి లక్ష్యాలు సాధించిన ఆర్కే 5 గని 22 మస్టర్లు పనిచేసిన కార్మికులకు రూ.1500, ఆర్కే 6 గని ఉద్యోగులకు రూ.1700, ఆర్కే న్యూటెక్ ఉద్యోగులకు రూ.1200, సీహెచ్‌పీ ఉద్యోగులకు రూ.2,200 అందించనున్నట్లు చెప్పారు.

గేట్ ర్యాంకర్‌కు సన్మానం

హాజీపూర్, మార్చి 21 : ఇటీవల విడుదలైన గేట్ ఫలితాల్లో ఆలిండియాలో 32వ ర్యాంక్ సాధించిన గుడెల్లి శివకుమార్ దంపతులను దొనబండ గ్రామంలో శ్రీ చైతన్య హైస్కూల్ యాజమాన్యం (బేతు రవి-రమాదేవి) శుక్రవారం సన్మానించింది. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ర్యాలీ

దండేపల్లి, మార్చి 21 : ఎస్సీ వర్గీకరణ సాధించడంపై దండేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. అనంతరం మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనిగారపు మురళికృష్ణ, జిల్లా అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య, మండలాధ్యక్షుడు మంథెన నవీన్, అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు ఎల్ బాపు, అట్రాసిటీ మెంబర్ బచ్చల అంజన్న, కొంగల నవీన్, రమేశ్, సుభాష్ తదితరులున్నారు.

అప్రమత్తంగా ఉండాలి

రెబ్బెన, మార్చి 21 : సింగరేణి ఉద్యోగులు వేసవిలో అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ మురళీ సూచించారు. ఖైర్‌గూడ ఓసీపీలో శుక్రవారం వేసవిలో తీసుకునే జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఓసీపీ పీవో మచ్చగిరి నరేందర్, మేనేజర్ శంకర్, సేఫ్టీ ఆఫీసర్ నారాయణ, డీవైపీఎం వేణు, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో వైద్యుడు తప్పకుండా ఉండాలి

కౌటాల, మార్చి 21 : మారుమూల ప్రాంతంలోని పీహెచ్‌సీలో తప్పకుండా వైద్యాధికారి ఉండాలని నేషనల్ హెల్త్ మిషన్ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ టీం హెడ్ డాక్టర్ రమణ అన్నారు. కౌటాల పీహెచ్‌సీని శుక్రవారం రాత్రి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సేవలు, రోగుల రోజువారీ ఓపీ, ఐపీ, జాతీయ ఆరోగ్య శాఖ చేపడుతున్న కార్యక్రమాల అమలుపై ఆరా తీశారు. వైద్యాధికారి లేని విషయంపై ఆయన స్పందించారు. మారుమూల ప్రాంతంలో తప్పకుండా వైద్యాధికారి అవసరం ఉందని, కొత్తగా ఉద్యోగాల్లో చేరిన స్టాఫ్ నర్సులు ఉత్సాహంగా పనులు చేస్తూ, సాధాణ ప్రసవాలు చేయడం అభినందనీయమన్నారు. ఇక్కడి వసతులు, వైద్యుల నియామకం తదితరాలపై కలెక్టర్‌తో చర్చించనున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు టీం సభ్యుడు డాక్టర్ శ్రీనివాస్, డీఎంహెచ్‌వో సీతారాం నాయక్, డిప్యూటీ ఎస్‌వో రమణ, ప్రశాంత్, డీడీవో నవత, వైద్యులు ఆర్షియా, ఫాజియా వైద్య సిబ్బంది ఉన్నారు.

కాసిపేట గనిపై కార్మికుల ఆందోళన

కాసిపేట, మార్చి 21 : మందమర్రి ఏరియా కాసిపేట గని డిప్యూటీ మేనేజర్ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని శుక్రవారం గనిపై కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధిక పని భారం మోపుతున్నారని, సస్పెండ్, చార్జిషీట్లు ఇస్తూ తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఇటీవల అధిక పని భారంతో, వేధింపులతో కార్మికులు ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. కార్మికుల ఆందోళనకు అన్ని కార్మిక సంఘాల నాయకులు మద్దతు ఇచ్చి, ఆందోళనలో పాల్గొన్నారు. కార్మికులను ఇబ్బందులు పెడుతున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మందమర్రి, మార్చి 21 : మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని మూడోవార్డు ఎస్వీ టెంపుల్ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే తమ పార్టీ ఆధ